నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# యాదాద్రి భువనగిరి

శనివారం 25 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 25, 2023
YADADRI BHUVANAGIRI
పేజీలు PAGES : 12




తుర్కపల్లి మండలం రాంపూర్ తండాలో ప్రచారంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

2లో..

## కాంగ్రెస్ దోచుకోవడం తప్ప చేసిందేమీ లేదు

గ్యారెంటీల పేరుతో మరోమారు మోసానికి యత్నం

ధరణిని ఎత్తివేస్తే మళ్లీ భూ తగాదాలు

కాళేశ్వరం జలాలు ఇచ్చి బీడు భూములను సస్యశ్యామలం చేశాం

గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తాం

తుర్కపల్లి మండలంలో బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ప్రచారం

అరవయ్యేండ్ల పాలనలో కాంగ్రెస్ నాయకులు అందినకాడికి దోచుకున్నారే తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని, గ్యారెంటీల పేరు చెప్పి ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తున్నారని బీఆర్ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ 24 గంటల కరెంట్ వద్దంటున్నద్దని, ధరణిని ఎత్తివేస్తామంటున్నదని, ఆ పార్టీకి ఓటేస్తే రైతు బతుకులు ఆగమేనని అన్నారు. నియోజకవర్గ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తుర్కపల్లిలో గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు.

*– తుర్కపల్లి, నవంబర్ 24*





భువనగిరి మండలం బీఎన్ తిమ్మాపురంలో బీఆర్ఎస్ ప్రచారానికి పెద్దఎత్తున హాజరైన జనం, మాట్లాడుతున్న ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

## కర్ణాటకలో 5 గంటల కరెంట్‌కే దిక్కులేదు

3లో..

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

ముంపు గ్రామం బీఎన్. తిమ్మాపురాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా

24 గంటల కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

బీబీనగర్ వరకు మెట్రో రైలు

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

కాంగ్రెస్ చెప్పే మాటలు నమ్మొద్దని, కర్ణాటక రాష్ట్రంలో 5 గంటల కరెంట్ ఇవ్వడానికే దిక్కులేదని బీఆర్ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. బీబీనగర్, భువనగిరి మండలాల్లోని పలు గ్రామాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పైళ్ల మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బీబీనగర్ వరకు మెట్రో రైలును పొడిగిస్తామని హామీ ఇచ్చారని, అది వస్తే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. నృసింహ సాగర్ రిజర్వాయర్‌లో సర్వం కోల్పోయిన బాధితులకు అండగా ఉంటానని, బీఎన్. తిమ్మాపురం గ్రామాన్ని దత్తత తీసుకుని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని తెలిపారు.

*– భువనగిరి కలెక్టరేట్/ బీబీనగర్, నవంబర్ 24*

## తుస్సుమన్న కాంగ్రెస్

రేవంత్ సభల్లో ఖాళీ కుర్చీలు

ఉమ్మడి జిల్లా పరిధిలో మూడు చోట్ల జనం లేక వెలవెల

ఐదారుగంటల ఆలస్యంగా రాక

వచ్చామా... వెళ్లామా అన్నట్లుగా వెనుదిరిగిన జనం

సభల పేరుతో పంతం నెగ్గించుకున్న రేవంత్‌రెడ్డి

సీనియర్లకు ఇష్టం లేకున్నా నల్లగొండలో పర్యటన

9లో..



యాదగిరిగుట్ట మండలం సైదాపురంలో జరిగిన కాంగ్రెస్ సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న సమయంలో ఖాళీగా కనిపిస్తున్న కుర్చీలు

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాల్గొన్న ఎన్నికల ప్రచార సభల్లో ఖాళీ కుర్చీలే దర్శనమిచ్చాయి. ఆయన ప్రసంగించే సమయానికి సభలకు వచ్చిన మెజార్టీ ప్రజలు తిరిగి ఇండ్లకు చేరకున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, స్థానికులు ఇలా కొద్ది మందితోనే రేవంత్ రెడ్డి సభలు కొనసాగాయి. రేవంత్ ప్రసంగించే సమయంలో నకిరేకల్, తిరుమలగిరి, యాదగిరి గుట్ట సభా ప్రాంగణాల్లో దర్శనమిచ్చిన ఖాళీ కుర్చీల ఫొటోలు, వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ అభ్యర్థులకు కొత్త టెన్షన్ పట్టుకుంది. రేవంత్‌రెడ్డి మీటింగ్ పెట్టి నెగెటివ్ ప్రచారానికి ఆస్కారం ఇచ్చినట్లైందన్న చర్చ ఆ పార్టీలో మొదలైంది. ఇప్పటికే ఈ నెల 22న నల్లగొండలో ఖాళీ కుర్చీలతో జరిగిన ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మీటింగ్‌తో నెగెటివ్ టాక్ నడుస్తుండగా ఇప్పుడు రేవంత్‌రెడ్డి మీటింగ్‌లు దానికి తోడయ్యాయన్న ఆందోళన ఆ పార్టీ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నది. ఇదిలా ఉంటే ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి వంటి నేతలకు రేవంత్‌రెడ్డి జిల్లా పర్యటన ఇష్టం లేదని సమాచారం. కానీ నల్లగొండలో సభల పేరుతో అడుగుపెట్టి వాళ్లపై పైచేయి సాధించానని చాటుకోవడం కోసమే రేవంత్‌రెడ్డి పట్టుబట్టి జిల్లా పర్యటనకు వచ్చినట్లు మరో చర్చ కూడా కాంగ్రెస్ పార్టీలో నడుస్తున్నది. అందుకే ఐదారు గంటలు ఆలస్యమైనా సరే రేవంత్‌రెడ్డి సభలకు హాజరవడం గమనార్హం.

*– నల్లగొండ ప్రతినిధి, నవంబర్24(నమస్తే తెలంగాణ)/యాదగిరి గుట్ట*

## బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి పరుగులు



రామన్నపేట మండలం సిరిపురంలో బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను ఎత్తుకున్న యువకులు

చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌దే

కాంగ్రెస్‌కు ఓటేస్తే పథకాలన్నీ ఆగిపోతాయి

మరింత అభివృద్ధి, సంక్షేమానికి కారు గుర్తుకు ఓటేయండి

రామన్నపేట మండలంలో బీఆర్ఎస్ నకిరేకల్ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రచారం

అన్ని రంగాల అభివృద్ధితోపాటు సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ సర్కారుదేనని ఆ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. రామన్నపేట మండలం సిరిపురం గ్రామంలో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరుమర్తి మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్ చేనేత కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపారన్నారు. 3 గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్‌తో కష్టాలు తప్పవని, కారు గుర్తుకు ఓటేసి అభివృద్ధిని కొనసాగించాలని కోరారు.

*– రామన్నపేట, నవంబర్ 24*

8లో..